




























# "జాగృతి" కళాశాల

## జ్ఞానానికి నిలయం, భవిష్యత్తుకు వెలుగు

అమృతపు గవిని వంటి పవిత్రతతో, సుజ్ఞానపు వారధిలా విద్యార్థులను ఉన్నత శిఖరాలకు తీసుకెళ్తున్న విద్యాలయం జాగృతి కళాశాల. ఇది కేవలం ఒక కాలేజీ మాత్రమే కాదుడ ప్రతి విద్యార్థి జీవితాన్ని మలిచే మహోన్నత కర్మాగారం. "శిఖరములకు బ్రతుకు పండు ఇచ్చోట భాగ్యహీనులకైనా జ్ఞాన సుధలు పారు భాగ్యసీమ" ఈ భావనకు నిజమైన రూపం జాగృతి కళాశాలలో ప్రతి రోజూ కనిపిస్తుంది. ఇక్కడ చదువుకునే ప్రతి విద్యార్థి, తన పరిస్థితులు ఎలా ఉన్నా, జ్ఞానం అనే ఆయుధంతో ముందుకు సాగేందుకు మార్గం పొందుతున్నాడు.

జాగృతి కళాశాల విజయానికి పునాది వేస్తున్న ప్రముఖ వ్యక్తిత్వం చైర్మన్ చిరంజీవి సార్. ఆయన దూరదృష్టి, విద్యపై ఉన్న అంకితభావం, విద్యార్థుల భవిష్యత్తుపై చూపే శ్రద్ధ ఈ సంస్థను ప్రత్యేక స్థాయికి తీసుకెళ్లాయి. అదే దారిలో ముందుకు తీసుకెళ్తున్న

### డైరెక్టర్లు

**రవీందర్ సార్:**

విద్యార్థుల అభివృద్ధి పట్ల అంకితభావంతో పనిచేసే నాయకుడు వారి భవిష్యత్తుకు సరైన దారిని చూపిస్తూ, ప్రతి ఒక్కరినీ ముందుకు నడిపించే మార్గదర్శకుడు.

**మహేందర్ సార్:**

క్రమశిక్షణ, నిర్వహణలో ప్రత్యేకమైన పట్టుదల కలిగిన మహేందర్ సార్ కళాశాల పురోగతికి బలమైన ఆధారం. ప్రతి అంశాన్ని దగ్గరగా చూసుకుంటూ అభివృద్ధిని నిరంతరం ముందుకు




తీసుకెళ్తారు.

**శ్రీనివాస్ రెడ్డి సార్:**

శాంత స్వభావం, అనుభవంతో విద్యార్థులకు మార్గనిర్దేశం చేసే వ్యక్తి క్రమబద్ధతతో, బాధ్యతతో కళాశాల అభివృద్ధికి తోడ్పడుతున్నారు.

**సునీల్ సార్:**

కళాశాల ఎప్పుడు ఏ కష్టంలో ఉన్నా "నేను ఉన్నాను" అంటూ ముందుకు వచ్చి బాధ్యత తీసుకునే నాయకుడు

**రాజు సార్ :**

రాజు సార్ మృదు స్వభావి కాలేజీలో ఎలాంటి పని ఉన్న చేసి కాలేజీలో జరిగే ప్రతి ఎగ్జామ్స్ లలో యాక్టివ్ గా పని చేసే వ్యక్తి రాజు సార్ ఈ మహా యాత్రకు మార్గదర్శకుడిగా నిలుస్తున్నారు ప్రిన్సిపల్ ఉమాపతిరావు సార్. ఆయన పరిపాలనా నైపుణ్యం, విద్యార్థుల పట్ల ఉన్న ప్రేమ, క్రమశిక్షణపై ఉన్న పట్టుదల కళాశాల వాతావరణాన్ని ఒక కుటుంబంలా మార్చింది.

జాగృతి కళాశాలలో ప్రతి మూలలో కనిపించే ఒక ప్రత్యేక వ్యక్తి "కంప్యూటర్ కృష్ణ". కళాశాల ప్రతి పనిలోనూ చురుకుగా పాల్గొంటూ, విద్యార్థులకు , సిబ్బందికి ఎప్పుడూ సహాయం చేస్తూ ఉండే ఆయన సేవలు ప్రత్యేకంగా నిలుస్తాయి.

అలాగే కాలేజీ పనులలో ఎప్పుడూ ముందుండే మహేందర్ , అడగందే అమ్మాయినా అన్నం పెట్టదు అంటారు కానీ అడగకముందే అన్నం పెట్టి తన కృషితో అందరి మనసులు గెలుచుకున్నారు.

కళాశాల అధ్యాపక బృందం జ్ఞానదీపాలు. వారు పాఠాలు చెప్పడం మాత్రమే కాదుడ ప్రతి విద్యార్థిని అర్థం చేసుకుని, వారి ప్రతిభను వెలికి తీయడంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. వారి బోధనలో ఉన్న నిబద్ధత, విద్యార్థుల పట్ల ఉన్న అనుబంధం ఈ కళాశాల ప్రత్యేకత.

ఇక్కడి విద్యార్థులు కూడా ఈ కుటుంబానికి ముఖ్యమైన భాగం. గురువులతో, సిబ్బందితో, స్నేహితులతో కలిసిమెలిసి ఉండే అనుబంధం జాగృతి కళాశాలను ఒక సజీవమైన విద్యాలయంగా నిలబెడుతోంది. ఇది కేవలం చదువుల స్థలం కాదుడ విలువలు నేర్చుకునే ప్రదేశం, వ్యక్తిత్వం వికసించే వేదిక.

"అవని అయినను అంతరిక్షమునైనను ఇంపైన భాష్యము మా జాగృతి కళాశాలలోనే" అనే మాటలు వాస్తవంగా అనిపించేలా ఇక్కడి వాతావరణం ఉంటుంది. ప్రతి విద్యార్థి తన కలలను నెరవేర్చుకునే దిశగా అడుగులు వేయడానికి ఈ కళాశాల ఒక బలమైన పునాది.

మొత్తానికి, జాగృతి కళాశాల అనేది ఒక విద్యాసంస్థ కాదుడ ఒక ఉద్యమం. జ్ఞానం, క్రమశిక్షణ, విలువలు, అనుబంధం ఇవన్నీ కలిసిన సమ్మేళనం.

ఇక్కడ నుంచి బయటకు వెళ్లే ప్రతి విద్యార్థిడ కేవలం డిగ్రీతో కాదుడ
జీవితాన్ని గెలిచే సామర్థ్యంతో బయటకు వస్తాడు.
జాగృతి కళాశాల విద్యకు మార్గం, విజయానికి వేదిక.














